క్లుప్తంగా

ఘనంగా మహాసామ్రాట్ అశోక చక్రవర్తి జయంతి



అశోకుని చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

ఏలూరు (టూటౌన్): మహాసామ్రాట్ అశోక [illegible] స్థానిక నరసింహారావుపే టలోని ఏఐవైఎస్ రాష్ట్ర కార్యాలయంలో [illegible] కార్యక్రమంలో [illegible] దాసరి శ్యాం, గొల్ల కిరణ్, [illegible] ఎంపీపీ కె.మా [illegible] తదితరులు పాల్గొన్నారు.

నేడు అవార్డు గ్రహీతలకు సన్మానం

ఏలూరు (ఆర్ఆర్‌పేట): స్థానిక హిందూ యువ [illegible] ఉత్సవాల్లో భాగంగా ఇటీవల ఉగాది సందర్భంగా రాష్ట్ర [illegible] ముందు శ్రీరామన వమి వేడుకలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బడేటి చంటి [illegible]

శనివారపుపేట విద్యార్థులకు పతకాలు

వ్యాధులపై అవగాహన

ఏలూరు (ఆర్ఆర్‌పేట): జాతీయ స్థాయి చిత్ర [illegible] అహ్మద్‌ను శనివారపు పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రకాష్ రావు, ఎస్ఎంసీ కమిటీ సభ్యులు, పాఠ శాల సిబ్బంది అభినందించారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

భీమడోలు: గ్రామాల్లో మౌలిక వసతుల కల్ప నకు ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోందని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. మం డలంలోని సూరప్పగూడెం, పోలసానిపల్లి, చెట్టున్నపాడు, ఆగడాలలంక, లక్ష్మీపురం గ్రామాల్లో నిర్మించిన సీసీ రోడ్లను శనివారం ఆయన ప్రారంభించారు. పోలసానిపల్లిలో డాక్టర్ బాబుజగ్జీవన్‌రామ్ విగ్రహాన్ని ఆవిష్క రించారు. హిందూ శ్మశాన వాటిక వద్ద బోర్ వెల్ పనులకు శంకుస్థాపన చేశారు. సర్పం చులు షేక్ రహీమాబేగం, భలే రాంబాబు, జల్లూరి వెంకట నరసమ్మ, రాజు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జల్లికొమ్మరలో బడిబాట ర్యాలీ



జల్లికొమ్మరలో నిర్వహిస్తున్న బడిబాట సమోదు ర్యాలీ

గణపవరం: ప్రభుత్వ పాఠశాలలను సద్వి నియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అన్నారు. శనివారం జల్లికొమ్మర గ్రామంలో యూపీ స్కూల్ విద్యాకమిటీ, విద్యార్థులతో కలిసి ఆయన బడిబాట సమోదు ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి 1వ తర గతిలో విద్యార్థుల ప్రవేశాలను నమోదు చేశారు. తొలుత కోమర్రు, ఎస్‌కొండేపాడు, కొమ్మర గ్రామాల్లో రూ.30 లక్షలతో ఇటీవల నిర్మించిన సీసీ రహదారులను ఎమ్మెల్యే ప్రారంభించారు. తహసీల్దారు అప్పారావు, ఎంపీడీతో బేబీ శ్రీలక్ష్మి, సర్పంచ్ కురెళ్ల వెంకట రత్నం, గ్రామ పెద్దలు కవల కోదండరాం బాబు, మహంకాళి, విద్యాకమిటీ చైర్మన్ నాగ పాణి తదితరులున్నారు.

● గణపవరం గ్రామంలో నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. సర్పంచ్ మూర అలంకారం, కూటమి పార్టీల నాయ కులు పాల్గొన్నారు.

విద్యుత్ చార్జీల బాదుడుకు సిద్ధం

- అధిక లోడు క్రమబద్ధీకరణకు 50 శాతం రాయితీ
- జూన్ నెలాఖరు నాటికి చెల్లించాల్సిందే
- ప్రజల్లో వ్యతిరేకత



సూరప్పగూడెం సబ్‌స్టేషన్



విద్యుత్ శాఖ విడుదల చేసిన పోస్టర్

భీమడోలు: అదనపు లోడు క్రమబద్ధీకరణ సాకుతో విద్యుత్ వినియోగదారులపై ప్రభుత్వం అధిక చార్జీల బాదుడుకు సిద్ధమైంది. సర్వీసుల లోడుకు మించి కిలోవాట్‌లను అవగాహన లేమితో వాడడం సర్వసాధారణం. అయితే తనిఖీల సమయంలో అపరాధ రుసుం పేరుతో రెట్టింపు విధిస్తున్నారు. దీంతో వినియోగదారులు తీవ్రంగా నష్టపోతు న్నారు. అలాంటి పరిస్థితులు తలెత్తకుండా ప్రభుత్వం ఒక మెట్టు దిగి సరిదిద్దుకునే పనిలో పడింది. వినియోగదారులకు 50 శాతం రాయితీతో క్రమబద్ధీకరించుకునేలా వెసులుబాటు కల్పించింది. ఈ నేపథ్యంలో విద్యుత్ సంస్థ భారీగా ఆదాయం సమకూర్చుకోనుంది. ఇంటికి విద్యుత్ కనెక్షన్ తీసుకునే సమయంలోనే వినియోగదారులు వాడే దీపాలు, ఇతర ఉపకరణాలకు సంబంధించి అంచనా వేసి కిలోవాట్లలో లోడ్‌ను లెక్కిస్తారు. ఆ మేరకు డెవలప్‌మెంట్ చార్జీలు, సెక్యూరిటీ డిపా జిట్ వసూలు చేస్తారు. ఒక కిలోవాట్ లోడుతో కనె క్షన్ తీసుకుంటే సెక్యూరిటి చార్జీల కింద రూ.200, డెవలప్‌మెంట్ చార్జీలు రూ.2 వేలు, దరఖాస్తుకు రూ.50 మొత్తం రూ.2250 చెల్లించాలి. అయితే ప్రస్తుతం ప్రకటించిన రాయితీలో రూ.1,250 చెల్లిస్తే సరిపోతుందని అధికారులు పేర్కొంటున్నారు.

విద్యుత్ సర్వీసులు ఇలా..

మండలం	సబ్‌స్టేషన్లు	గృహం	వ్యవసాయం, వాణిజ్యం
భీమడోలు	05	21,000	3,000
ద్వారకాతిరుమల	07	19,000	6,000

కిలోవాట్	అసలు ధర	రాయితీ (రూ.ల్లో)
ఒకటి	2,250	1,250
రెండు	4,450	2,450
మూడు	6,650	3,650
నాలుగు	8,850	4,850
ఐదు	11,050	6,050

విద్యుత్ కోతలు.. పెరుగుతున్న ఛార్జీలు

వ్యాపార, గృహ, వ్యవసాయ కనెక్ష న్లకు డిజిటల్ మీటర్లు బిగింపు యుద్ధప్రాతిపదికన కొనసాగుతోం ది. ఇప్పటికే వ్యాపార కనెక్షన్లకు డిజిటల్ మీటర్లను అమర్చారు. దీంతో విద్యుత్ బిల్లులు పెరుగుతు న్నాయి. డిజిటల్ మీటర్లు బిగించ కుండానే ఇళ్ల బిల్లులు మోత మోగు తున్నాయి. వేసవి ఆరంభం నుంచే పలు కారణాల రీత్యా శుక్రవారం తో మిగిలిన రోజుల్లోనూ విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నారు. కూటమి ప్రభుత్వం లో విద్యుత్ బిల్లులు గతం కన్నా రెట్టింపు పెరిగిపో యాయి. వేసవి కావడంతో ఎండల తీవ్రతను తట్టు కునేందుకు ఏసీల వినియోగం పెరిగింది. ఈ నేపథ్యంలో వినియోగదారులకు విద్యుత్ బిల్లుల షాక్ కొడుతోంది.

గడువు పెంచాలి

కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను తుంగలోకి తొక్కింది. పథకాలు అమలుకాక పేదల చేతిలో చిల్లి గవ్వ లేకుండా పోయింది. జూన్ నెలాఖరులోపు అదనపు లోడు క్రమబద్ధీకరణ నగదు చెల్లించాలని అధికారులు చెబుతున్నారు. ఈ నగదు వర్షాకాలం, శీతాకాలాల్లో చెల్లించేలా అవకాశం ఇవ్వాలని సామాన్య, మధ్యతరగతి ప్రజలు కోరుతున్నారు.

షాక్ కొడుతున్న బిల్లులు



కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను భారీగా పెంచేసింది. ప్రతి రోజూ అనధికారంగా విద్యుత్ కోతలు విధిస్తున్నారు. ప్రజలు వాడుకునే విద్యుత్ వినియోగం తక్కువగా ఉన్నా బిల్లులు మోత మోగుతున్నాయి. పేదలు విద్యుత్ బిల్లులు చెల్లించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యుత్ శాఖ సాంకేతిక కారణాలు చూపుతూ వినియోగదారులపై మరింత బాదుడుకు పూనుకోవడం దారుణం.

– గంటా శ్రీనివాసరావు, ఎంపీటీసీ, ఎంఎంపురం

ఆందోళన వద్దు.. వాడకం మేరకే బిల్లు

అదనపు లోడు క్రమబద్ధీకరణకు ప్రభుత్వం మంచి అవకాశం కల్పించింది. వినియోగదారు లంతా జూన్ 30లోపు స్వచ్ఛందంగా దరఖాస్తు చేసుకోవాలి. ఆన్‌లైన్ లేదా విద్యుత్ ఉపకేం ద్రంలో దరఖాస్తు చేసుకునే వీలుంది. అపోహలకు ఆస్కారం లేదు. గ్రామాల్లో వినియోగదా రులకు అవగాహన కల్పిస్తున్నాం. విద్యుత్ వాడకం మేరకు బిల్లులు వస్తాయి. ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదు.

– వి.శివాజీ, విద్యుత్ ఏఈ, భీమడోలు

సగర్ల సంక్షేమం, అభివృద్ధికి కృషి



ఆంజనేయులును సన్మానిస్తున్న రాష్ట్ర నాయకులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): సగర్ల అభివృద్ధి, సం క్షేమానికి కృషి చేస్తానని సగర సంఘం జిల్లా నూతన అధ్యక్షుడు కుప్పాల ఆంజనేయులు తెలి పారు. శనివారం స్థానిక జీహెచ్‌డీ ఎంపైర్‌లో నిర్వ హించిన సగర సంఘం జిల్లా సమావేశంలో ఆయన మాట్లాడారు. సగర్లు అన్ని రంగాల్లో వెనకబడి ఉన్నారని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తాడి శెట్టి గోపీరావు మాట్లాడుతూ సగర్లకిచ్చే కుల ధ్రువీ కరణ పత్రాల్లో సగర (ఉప్పర) అని ఇవ్వాలని డిమాండ్ చేశారు. సగర్లకు విద్యా, ఉద్యోగ, రాజ కీయ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని, అన్ని ఎన్నికల్లో సగర్లకు కొన్ని సీట్లను అన్ని రాజకీయ పార్టీలు కేటాయించి, తమ రాజకీయ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

సగర సంఘం జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

సంఘం జిల్లా అధ్యక్షుడిగా కుప్పాల ఆంజనే యులు, ప్రధాన కార్యదర్శిగా తాడిశెట్టి శివప్రసాద్, గౌరవ అధ్యక్షుడిగా గండికోట సీతారామరాజు, కోశాధికారిగా తాడిశెట్టి శివయ్య, జిల్లా యువజన అధ్యక్షుడిగా ఇబ్బా నాగేశ్వర రావు, ప్రధాన కార్యద ర్శిగా గాదె వెంకట రమణ, ఏలూరు నియోజకవర్గ అధ్యక్షుడిగా కగ్గా ప్రసాద్, యువజన అధ్యక్షునిగా రెడ్డి రామకృష్ణ, గోపాలపురం నియోజకవర్గ అధ్య క్షుడిగా దండ్రు వీరపాండు ఎన్నికయ్యారు. కార్యక్ర మంలో సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పరి సురే ష్, కోశాధికారి జక్క అప్పారావు, సీనియర్ నాయ కులు రెడ్డి రాంబాబు, గండికోట చిన రంగారావు తదితరులు పాల్గొన్నారు.

రాములోరి కల్యాణానికి ముస్తాబు



కైకరంలో సీతారాముల కల్యాణానికి ఏర్పాట్లు చేస్తున్న భక్తులు

ఉంగుటూరు: కైకరంలో తూర్పువీధి కళింగ రామా లయంలో సీతారాముల కల్యాణం మహోత్సవానికి శనివారం భారీ ఏర్పాట్లు చేశారు. సీతారాములు, ఆంజనేయస్వాములకు వివిధ ద్రవ్యాలతో అభి షేకం చేశారు. ఆదివారం కల్యాణానికి భక్తులు గోటితో ఒలిచిన 1,01,514 తలంబ్రాలను సిద్ధం చేశారు. ఆలయాన్ని పూలతో అలంకరించారు.

భీమడోలు మండలంలో..

భీమడోలు: శ్రీరామనవమి వేడుకలకు పల్లెలు ముస్తాబయ్యాయి. మండలంలోని గుం డుగొలను, భీమడోలు, పూళ్ల, పోలసానిపల్లి, సూరప్పగూడెం, కురెళ్లగూడెం, కొల్లేరు గ్రామాల్లోని రామాలయాను సుందరంగా అలంక రించారు. గుండుగొలను సీతారామాలయంలో ఆలయ ఫౌండర్ కొండ గంగారాజ్‌కుమార్ ఆధ్వ ర్యంలో భద్రాదిలో జరిగే సమయానికి ఇక్కడా కల్యాణం నిర్వహిస్తారు. భీమడోలు రాజులవీధి ఆలయాన్ని సుందరంగా ఆలంకరించారు.

15లోగా పశుగణన పూర్తిచేయాలి

ద్వారకాతిరుమల: రాష్ట్ర పర్యటనలో భాగంగా కేం ద్ర ప్రభుత్వ సలహాదారు(గణాంకాలు) జగత్ హజారికా శనివారం చినవెంకన్న దివ్య క్షేత్రాన్ని సం దర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్వామి, అమ్మవార్లను దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం ఆలయ అర్చకులు, పండితుల నుంచి వేద ఆశీర్వచనాన్ని పొందారు. ఆ తరువాత 21వ అఖిల భారత పశుగణన కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ముందుగా శ్రీవారి గోసంరక్షణ శాలలో ఈ తనిఖీలు జరిపారు. అనంతరం సూర్యచంద్రరా వుపేట గ్రామంలో క్షేత్ర స్థాయిలో పర్యటించి పాడి రైతులు, మేకలు, గొర్రెల పెంపకందారుల వద్ద నుంచి వివరాలను సేకరించారు. అలాగే పశు గణన చేస్తున్న ఎన్యూమరేటర్లను వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా జగత్ హజారికా మాట్లా డుతూ పశు గణన కార్యక్రమాన్ని ఈ నెల 15వ తేదీ లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా పశు సంవర్ధక శాఖ జేడీ డాక్టర్ టి.గో విందరాజు, డాక్టర్ శ్రీనివాస రాజు, చందు, భీమ డోలు ఏడీ డాక్టర్ సాయి రమేష్, డాక్టర్ హర్ష, ద్వారకాతిరుమల మండలం పశు వైద్యాధికారి అం గర సురేష్, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మహోన్నత వ్యక్తి బాబూ జగ్జీవన్‌రామ్

పెదపాడు : దేశానికి మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీ వన్ రామ్ చేసిన సేవలు మహోన్నతమైనవని జేసీ దాత్రిరెడ్డి అన్నారు. వట్లూరు గురుకుల పాఠశాలలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుక నిర్వహిం చారు. ఆయన చిత్రపటానికి జేసీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాంస్కృ తిక కార్యక్రమాలు నిర్వహించిన విద్యార్థులను ఆమె అభినందించారు. పలువురు అధికారులు పాల్గొన్నారు.

ఉంగుటూరు మండలంలో..

ఉంగుటూరు: కైకరం, నల్లమాడు గ్రామాల్లో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమాన్ని మాదిగ రిజ ర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. సమితి సీనియర్ నాయకుడు మాముడూరి ఏలియా మాదిగ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పిం చారు. నాయకులు జంపల్లి దేవుతులు, నడ్డి యేజయ్య, బి.కార్తీక్ మంద సరోజిని, మాము డడూరి పద్మ, బాబిజ సత్యనారాయణ, గాలింకి ఆనంద్ తదితర ,కార్యకర్తలు పాల్గొన్నారు. ఉప్పాక పాడు పాఠశాల వద్ద జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు, అరుం ధతి సేవాసమితి నాయకులు పాల్గొన్నారు.



కైకరంలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఏలియా మాదిగ

జగ్జీవన్ రామ్ గొప్ప ప్రజానేత

దెందులూరు: భారత మాజీ ప్రధాని డాక్టర్ బాబూ జగ్జజీవన్ రామ్ గొప్ప ప్రజానాయకుడని తహసీ ల్దార్ బి.సుమతి అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాలు వేసి నివాళులర్పించారు. డీటీ స్వామిదాసు, ఆర్ఐ హేమమాలిని, వీఆర్వోలు పాల్గొన్నారు.

నేడు రొయ్యల రైతుల మహాధర్నా



పట్టుబడి చేస్తున్న రొయ్యలు

గణపవరం: రొయ్య సాగులో నేటి సంక్షోభం ఇం తకు ముందెన్నడూ చూడలేదని రొయ్యల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మేతలు, మందులు, నిర్వహణ ధరలు విపరీతంగా పెరిగిపోగా, రొయ్య ల ధర మాత్రం పాతాళానికి పడిపోయిందని వాపో తున్నారు. తమను ఆదుకోవాలంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మొర పెట్టుకుంటున్నా పట్టించుకునే పరిస్థితులు లేవని రోడ్డెక్కుతున్నారు. అమెరికా ఆం క్షల ఫలితంగా ఒక్కసారిగా రొయ్యల ధర పడిపోవ డంతో ఆక్వా రైతులకు నోటమాట రావడంలేదు. కిలోకు రూ.5 లేక రూ.10 తగ్గితేనే గగ్గోలు పెట్టే రై తులు ఒక్కసారిగా కిలో రొయ్యల ధర రూ.30 నుం చి రూ.40 వరకు పడిపోవడం వ్యాపారుల మాయా జాలమేనని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యం లో రైతులు ఎక్కడికక్కడ పట్టుబడులు నిలిపివేసి న్యాయం కోసం రోడ్లపైకి వస్తున్నారు. గణపవరం ఏరియాలో ఆక్వా సాగు చేస్తున్న రైతులంతా ఈనెల 6న గణపవరం పోలీస్ ఐలెండ్ సెంటర్‌లో మహాధ ర్నాకు సమాయుత్త మవుతున్నారు. ఇప్పటికే గణప వరం, నిడమర్రు, ఉండి, ఆకివీడు, ఉంగుటూరు, పెంటపాడు మండలాలకు చెందిన రొయ్య రైతు లంతా ధర్నాలో పాల్గొనాలని రొయ్యరైతు సంక్షేమ సంఘం నాయకులు సమాచారం అందించారు.

వ్యాధులపై అవగాహన



దోమకాటుపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

గణపవరం: దోమకాటు వల్ల అనే క వ్యాధులు వచ్చే అవకాశం ఉందని తాడేపల్లిగూడెం యూనిట్ మలేరియా అధికారి వైవీ లక్ష్మ ణరావు అన్నారు. శనివారం గణపవరం లోని జగన్నాథపురంలో కీటకజనిత వ్యాధులు, వారంలో ఒకరోజు డ్రైడే, దోమల వ్యాప్తి, దోమలకాటు వల్ల వచ్చే వ్యాధులు, తీసుకోవాల్సిన జాగ్రత్త లపై ప్రజలకు అవగాహన కల్పించారు. నీటినిల్వలు ఎక్కడున్నా దోమలు వృ ద్ధి చెందుతాయని, నీటి తొట్టిలను వారం వారం శుభ్రం చేయాలని, దోమల లార్వాను నిర్మూలించి దోమల సంతతి వృద్ధి చెందకుండా చూసుకోవాలని లక్ష్మణరావు సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సాధా రణ జ్వరమైనా ప్రాథమిక పరీక్షలు చేయించుకోవాలని అవగాహన కల్పిం చారు. కార్యక్రమంలో కీటక జనిత వ్యాధులు, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వి.త్రినాథ్, ఆరోగ్య సహా యకులు యోహాను, సిబ్బంది పాల్గొన్నారు.

నత్తే నయం

- మెడికల్ కాలేజీ నిర్మాణ పనుల్లో పురోగతి నిల్
- కూటమి సర్కారు ఆధీనంలోనే కాలేజీ నడిచేనా?



ఏలూరు జీజీహెచ్ ప్రాంగణంలో శాశ్వత ప్రభుత్వ మెడికల్ కాలేజీ భవన నిర్మాణం

ఏలూరు టౌన్ : ఏలూరు నగరానికే తలమా నికంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలను వైఎస్సార్ సీపీ హయాంలో ఏర్పాటు చేశారు. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అనుమతులు మంజూరు చేయించి, ఆగమే ఘాలపై ప్రభుత్వ మెడికల్ కాలేజీని ఏలూరు నగరానికి తెచ్చారు. యుద్ధప్రాతిప దికన ఏలూరు పాతబస్టాండ్ సమీపంలో డీఎంహెచ్‌ఓ కార్యాలయం వద్ద ఆధునిక సౌకర్యాలతో మెడికల్ కాలేజీ భవనాన్ని నిర్మించి 2023 సెప్టెంబర్ 2న ఎంబీబీఎస్ తరగతులు ప్రారంభించారు. కానీ ఏలూరు జీజీహెచ్‌లో నిర్మించాల్సిన శాశ్వత మెడికల్ కాలేజీ భవన నిర్మాణం నత్తనడకన సాగు తోంది. కూటమి సర్కారు హయాంలో ఏనా టికి ఈ భవన నిర్మాణాన్ని పూర్తి చేస్తారో తెలియని సందిగ్ధ పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ తీరుపై ఏలూరు నగర ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వ ఆధీనంలోనే మెడికల్ కాలేజీ

ఏలూరులో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఏర్పా టై రెండేళ్లయింది. రెండో ఏడాది ఎంబీబీఎస్ తరగతులు సైతం నడుస్తున్నాయి. వైఎ స్సార్ సీపీ హయాంలో నాటి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ మెడికల్ కాలే జీకి రూ.525 కోట్లు వెచ్చించేలా చర్యలు చేపట్టారు. ఏలూరు సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలోని 23 ఎకరాల్లో శాశ్వత మెడి కల్ కాలేజీ భవనం, వైద్య విద్యార్థులకు సక ల సౌకర్యాలతో హాస్టల్స్ భవనాలు, అత్యా ధునిక వైద్య సేవలతో కూడిన బోధనాసు పత్రి భవనం, ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, బోధనేతర సిబ్బంది, నర్సింగ్ స్టాఫ్‌కు క్వార్టర్లు నిర్మించాలని నిర్ణయించా రు. ప్రభుత్వ ఆధీనంలోనే మెడికల్ కాలేజీ నిర్వహణ ఉండేలా చర్యలు చేపట్టారు.

ప్రభుత్వమే నిర్వహిస్తుందా ?

కూటమి పార్టీలు అధికారం చేపట్టి 10 నెల లు కావస్తున్నా మెడికల్ కాలేజీ శాశ్వత భవ న నిర్మాణం పనులు సా..గుతూ ఉన్నాయి. 2.70 లక్షల చదరపు గజాల విస్తీర్ణంలో సు మారు రూ.80 కోట్లతో భవనం నిర్మించేలా చర్యలు తీసుకున్నారు. ఐదేళ్ల ఎంబీబీఎస్ వై ద్య విద్యార్థులకు సకల సౌకర్యాలు, అత్యా ధునిక ల్యాబ్‌లు, డిజిటల్ క్లాస్ రూమ్స్ వం టివి ఈ భవనంలో ఏర్పాటు చేయాల్సింది. కానీ కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీ లను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేసే యోచనలో ఉండడంపై సర్వత్రా ఆందోళన వ్యక్తం అవుతోంది. శాశ్వత భవన నిర్మాణా న్ని కావాలనే ప్రభుత్వం జాప్యం చేస్తుందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ప్రైవేటు పరం సరికాదు

ఏలూరు ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏపీ ప్రభుత్వ ఆధీనంలోనే నడపాలి. కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టాలనే ఆలోచన ఉంటే విర మించుకోవాలి. శాశ్వత భవన నిర్మాణాలను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి వైద్య విద్యా ర్థులకు అందుబాటులోకి తీసుకురావాలి. మూడో సంవత్సరం తరగతులు ప్రారంభం నాటికైనా అన్ని సౌకర్యాలతో వైద్య విద్య అభ్యసించేలా చర్యలు తీసుకోవాలి.

– కాకి నాని, జిల్లా అధ్యక్షుడు, పీడీఎస్‌యూ

వైఎస్సార్ సీపీ ఘనతే

మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో మేరకు ప్రతి పార్లమెంట్ నియోజకవర్గానికి ఒక ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసి చూపించారు. ఏలూరు నగరంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా మెడికల్ కాలేజీ స్థాపించారు. కూటమి ప్రభుత్వం హయాంలో నిర్మాణ పనులు నెమ్మదించాయి. వేగంగా భవనాల నిర్మాణాలు పూర్తి చేసి, వైద్య విద్యార్థులకు అందుబాటులోకి తేవాలి.

– పాతినవలస రాజేష్, జిల్లా అధ్యక్షుడు, వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం